102199

సంపుటం 11 సంచిక 160

రిజిస్టర్ హెచ్. నెం. 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

8--6--58 హైదరాబాదు మంగళవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

చైనాలో బ్రహ్మాండమైన జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి

పెకింగ్, జూన్ 2

చైనాలో ఒక బ్రహ్మాండమైన జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావించబడింది. ఈ నదిపై కట్టిన యీ ప్రాజెక్టుకు చెందిన ఆనకట్టపొడవు 136 మీటర్లు, ఎత్తు 40 మీటర్లు. ఈ ప్రాజెక్టు రిజర్వాయర్‌లో 37 మిలియన్ ఘనపు మీటర్ల నీరు నిలువ చేయవచ్చును. ఈ డాం క్రింద నాలుగు పవర్ జెనరేటర్లు పనిచేస్తున్నాయి. వీటినుండి ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తి మొత్తం 800 వేల కిలోవాట్లు.

(యు-పి-ఐ)

నగరంలో వాంతులు, భేదులు, కలరావ్యాధి

హైదరాబాద్, జూన్ 2: గత గురువారం నుండి లింగంపల్లిలోని ఫీవర్ ఆసుపత్రిలో వాంతులు, భేదుల వ్యాధితో పీడింపబడుతున్నవారు 55 గురు చేర్చబడ్డారు. గత వారంలో ఇలాగే 14 కలరా కేసులుకూడా అక్కడ చేర్చబడ్డాయి. తిమ్మాపురంలో జరిగిన దర్గా జహాంగీర్ పీరాన్ ఉరుసుకు పోయివచ్చిన యాత్రికులవల్ల కలరా వ్యాపించినట్లు మునిసిపల్ కమిషనర్ తెలిపారు. జాగ్రతాచర్యలుగా యీవేళ కార్పొరేషన్ ఉద్యోగులు నగరమంతా గాలించి క్రుళ్ళిన మిగుల మర్గిన వండ్లను,ప్రాచీ పదార్థాలను అంగళ్ళనుండి తొలగిస్తున్నారు. బేగంబజారు, చుడీబజారు, సన్నిమండీలలో యీ వ్యాధులు కానవస్తున్నాయి.

వారం రోజుల వ్యవధిలోనే యుద్ధవిరమణ సంధి ఉల్లంఘన

సరిహద్దు ప్రాంతంపై మళ్లీపాక్ కాల్పులు

కరీంగంజ్, జూన్ 2

ఇండియా సరిహద్దు ప్రాంతమయిన లాంటూపై గత రాత్రి పాకిస్థాన్ దళాలు కాల్పులు జరిపాయి. యీ కాల్పులప్రాంతం కరీంగంజ్‌కు 6మైళ్ల దూరంలో ఉంది.

పాక్ కాల్పుల వలన ప్రాణ నష్టం గాని, ఆస్తినష్టంగాని జరుగలేదు.

ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య సరిహద్దు కాల్పులు ఆపుచేస్తూ యుద్ధ విరమణ సంధి మే 29 నుండి అమలు జరిగిన విషయం పాఠకులెరిగినదే.

ఇప్పుడు ఆ ఒప్పందం జరిగి సరిగా వారంరోజులు దాటిందో లేదో పాకిస్థాన్ దాన్ని ఉల్లంఘించింది.

బెల్జియం ఎన్నికలలో ప్రతిపక్ష విజయం

ప్రస్తుత మిశ్రమ ప్రభుత్వ స్థానములో గెలుపొందిన సోషల్ క్రిస్టియన్లకు అధికారం

బ్రస్సెల్స్, జూన్ 2

నిన్న బెల్జియంలో జరిగిన జనరల్ ఎన్నికలలో సోషల్ క్రిస్టియన్ పార్టీ విజయాన్ని సాధించినది.

212 స్థానాలు గలిగి ప్యూటీల ఛాంబర్స్‌లో 106 స్థానాలను సోషల్ క్రిస్టియన్లు పొందారు. సోషలిస్టులకు 84, లిబర్స్‌కు 19, కమ్యూనిస్టులకు 2 స్థానాలు వచ్చినవి. కాథాలిక కౌన్సిళ్ళు 46 గురు సెనేటర్లను ఎన్నుకొనేవరకూ అంతిమ స్వరూపం ఏర్పడదు.

గత నాలుగేండ్లుగా ప్రతిపక్షంలో ఉన్న సోషల్ క్రిస్టియన్లు అధికారానికి వస్తారు. వారి విజయం ఫలితంగా ప్రధాని అబిలీవాన్ ఆకర్ నాయకత్వములోగల సోషలిస్టు-లిబరల్ మిశ్రమ ప్రభుత్వం రాజీనామా యివ్వాలి.

మొత్తం స్థానాలలో కేవలం సగం వచ్చిన క్రిస్టియన్లు అధికారాన్ని నిర్వహించలేకపోవచ్చుననిపరిశీలకు లంటున్నారు. కామ్రుప్రతిపక్షంలోనే ఉంటామని సోషలిస్టులు ప్రకటించారు.

ఆంధ్ర చిత్రకారునికి బంగారు పతకం

విజయనగరం, జూన్ 2

"కుమ్మరి"అని చిత్రాన్ని రచించిన శ్రీ కల్యాణ ప్రసాద్ శర్మ (విజయనగరం)కు కొచ్చిన్ స్కూల్ ఆఫ్ ఆర్ట్సు తరఫున దాని రజతోత్సవ సందర్భంగా బంగారు పతకం బహూకరింపబడింది. కేంద్ర డిప్యూటీ ఆహారమంత్రి శ్రీ ఎ.ఎం థామస్ యీ బహుమతి ప్రదానం కావించారు.

రిక్షా ప్రమాదంలో ఒకస్త్రీ మృతి

తాడేపల్లిగూడెం, జూన్ 2

ఒక సైకిల్ రిక్షా ఒక నాగలి ట్రాక్టరుతో ఢీకొన్న ప్రమాదంలో ఆ రిక్షాలోగల స్త్రీ మరణించింది, ఆమెతో పాటు ఉన్న ముగ్గురు పసిపాపలు మాత్రం చెక్కుచెదరకుండా సురక్షితంగా బయటపడ్డారు.

గత శనివారం నాడు పెర్మలి-తణుకు రోడ్డుమీద యీప్రమాదం జరిగింది.

కేంద్రప్రభుత్వంచే బియ్యం సేకరణ

తాడేపల్లిగూడెం, జూన్ 2

ఆహార వ్యవసాయశాఖ స్థానికఅసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ టి. ఇ. కృష్ణస్వామి గరికసన్నాలు రెండో పంట బియ్యం సేకరిస్తున్నారు. ఆయనచౌకరకం నల్లార్లుకూడ సేకరిస్తారని తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వానికి మొన్న 16 వేగన్లు కేటాయించబడినవి.

ఈనెలలో ప్రయివేటు వ్యాపారులకు కాలికట్‌కు 7, కొచ్చికాకు 3, రాయపురం, గుంతకల్, బళ్ళారిలకు ఒక్కొక్కటి చొప్పున వేగన్లు కేటాయించబడినవి,

ఈ నెలలో ఇంతవరకూ బెంగుళూరుకు 20, బొంబాయికి 10, జడ్చర్లకు 22, బొబ్బిలికి 23, హైదరాబాద్‌కు 45, యిలాగే మరికొన్ని చోట్లకు కొద్దిపాటివేగన్లను భారత ప్రభుత్వం తరఫున ఎగుమతి చేయడం జరిగింది,

హైద్రాబాద్‌లో బ్రాంచీలున్న స్థానిక ప్రయివేటు వ్యాపారులకు అక్కడికి వేగన్లు కేటాయించక పోవడంతో యిబ్బంది కలుగుతున్నది.

అక్కుళ్ళు ముడిబియ్యం బస్తా ధర రు.37 ఉన్నది. అనగా ఇది కంట్రోలు ధరపై రు 3 ఎక్కువ, గరిక సన్నాలు రు. 39-50 నుండి రు. 35, నల్లార్లు రు. 19-50 నుండి రు. 20-50వరకూ అమ్మబడుతున్నవి.

ట్రాఫిక్ రిగ్యులేషన్

మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ పెండ్యాల వాసుదేవరావు ట్రాఫిక్‌ను అదుపులో పెట్టవలసిందిగా పోలీసులను కోరిన ఫలితంగా మొన్న టినుండి వివిధప్రాంతాలలో లీటుకాని ట్రేలిల్స్ నిలబడి ట్రాఫిక్‌ను అదుపులోపెడుతున్నారు.

మోటార్ వాహనాలు, ట్రాక్టర్ల వేగాన్ని అదుపులోపెట్టాలని వ్యక్తులు సంస్థలు ఆందోళన చేస్తూవచ్చారు. అయితే వివిధ కేంద్రాలలో ట్రాఫిక్ సైనుబోర్డులు లేవు.

మతం మార్పు

హిందూ, క్రైస్తవ పేర్లుగల ఒక ప్రభుత్వోద్యోగి హిందువుగా మారినట్లు క్రిస్టియన్ మిషనరీకి తెలియజేశాడు.

మొదట ఇతడు హరిజనుడు. గత ఏప్రిల్‌లో క్రిస్టియన్ బాలికను చేపట్టి క్రైస్తవుడయినాడు.

శ్రీ ప్రభాకర ఉమా మహేశ్వర పండితుల ఉపన్యాసాల ప్రభావంవలన అతడలామారినాడని కొందరూ, హరిజనుడుగాఉంటే ప్రభుత్వంనుండికొన్ని సౌలభ్యాలను పొందవచ్చునని మారినట్లు కొందరు అంటున్నారు.

ఆంధ్ర-మద్రాసు సరిహద్దు సమస్య

అవిభక్త మద్రాసుప్రభుత్వం ప్రచురించిన "మద్రాసు సాధారణ పరిపాలన మాన్యుయల్" లోని జనాభా లెక్కలను ఆధారంగా తీసుకొంటే ఉత్తరార్కాట్, చెంగల్పట్టు, సేలం జిల్లాలలోని కొన్ని భాగాలనూ,బరిస్సాలోని గంజాం, కోరాపుట్టి జిల్లాలలోని కొన్ని భాగాలనూ ఆంధ్రులుకోరడం సమంజసమని తేలుతుంది, ఈ జిల్లాల్లో తెలుగువారు మెజారిటీగాఉన్న ప్రాంతాలు స్పష్టంగా అరోక మ్యాప్‌లో పేర్కొనబడినవి.

శిక్షణ యివ్వబడును

యస్. యస్. యల్. సి. లేక హెచ్, యస్. యల్. సి. పాస్ (లేక) ఫెయిల్ స్త్రీ, పురుషులకు:-

పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్సుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను మరియు అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగను పని చేయుటకు శిక్షణ యివ్వబడును. వివరములకు రెండు 8 న. పై. పంపవలయును.

ప్రిన్సిపాల్

ఆంధ్రా టెలిగ్రాఫ్ అండ్ వైర్‌లెస్ ట్రెయినింగ్ కాలేజి, పొత్తూరి వారి తోట, గుంటూరు- 1.

నిజామాబాద్‌లో 120 వేడిమి: రాష్ట్రంలో 7 వేసవి చావులు

హైద్రాబాద్, జూన్ 2

ఇక్కడికి 150 మైళ్ళ దూరములో ఉన్న నిజామాబాద్‌లో యీవేళ 120 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు చేయబడింది.

ఈయేడు వేసంగిలో యింత ఉష్ణోగ్రత రాష్ట్రంలో ఎక్కడా లేదు.

గోదావరీ నది ఒడ్డున గల భద్రాచలంలో నేడు ఉష్ణోగ్రత 117 డిగ్రీలుండి ఈప్రాంతంలో గత వారం రోజులుగా బావులన్నీ ఎండిపోవడం ప్రారంభించినందున నీటికొరత ఏర్పడుతున్నది.

రాష్ట్రంలోని వివిధప్రాంతాలలో వడదెబ్బ వల్ల ఏడుగురు మరణించినట్లు వార్తలు చేరాయి. భద్రాచలానికి 2మైళ్ల దూరానగల ఏటిపాక గ్రామములో యీవేళ ఒక బాలుడు మృతి చెందాడు.

ఉభయ నగరాల్లో కూడా యీవేళ అత్యధికోష్ణం, వడగాడ్పులు సంభవించాయి.

చెట్టు క్రిందపడి 8 గురి మృతి

కలకత్తా జూన్ 2: ఈవేళ సాయింత్రం యిక్కడికి ఆగ్నేయంగా 30 మైళ్ళ దూరాన మధ్యంగ్రామం అనుచోట పెనుగాలి బీభత్సంలో పెళ్ళగిలి కూలిపోతున్న ఒక చెట్టుక్రింద ఒక ప్రయాణికుల బస్సు పడినందున అందులో ఉన్న ముగ్గురు మరణించారు, మరో 16 గురు గాయపడ్డారు. ఈసాయంత్రం 15 నిముషాల పాటు వీచిన తుఫాను గాలివల్ల యీ ప్రమాదము జరిగింది.

ఒరిస్సాలోకూడా తుఫాను గాలి

కటక్, జూన్ 2: ఈ సాయంత్రం కటక్ ప్రాంతాల అరగంటసేపు పెనుగాలి వీచినందున చాలా చెట్లు కూలిపోయాయి, చిన్న గుడిసెలు ఎగిరిపోయాయి. గాలితో పాటు వర్షం కూడా కురిసి ఉష్ణోగ్రత 10 డిగ్రీలు తగ్గింది. చెట్లక్రింద పడి నల్గురు గాయపడ్డారు. నగరంలో టెలిఫోన్లు, ఎలక్ట్రిక్ దీపాలు 60 శాతం పని చేయలేదు; లైన్లు తెగిపోయాయి. విద్యుచ్ఛక్తిలేనందున సాయంత్రం పత్రికలు వెలువడలేదు.

రేపే అల్జీరియాకు డిగాలీ ప్రయాణం

ప్రత్యేకాధికారాల బిల్లుకు అసెంబ్లీ ఉపసంఘ ఆమోదం

ప్యారిస్, జూన్ 2

అల్జీరియాలోని ఫ్రెంచి సుప్రీం కమాండరు జనరల్ రవూల్ సలాన్ యీవేళ రేడియోద్వారా ప్రకటిస్తూ నూతన ఫ్రెంచిప్రధాని జనరల్ డిగాలీ బుధవారంనాడు అల్జీరియాకు వస్తానని తనతో టెలిఫోన్‌మీద చెప్పాడని వెల్లడించాడు.

డిగాలీ, రవూల్ సలాన్‌తో టెలిఫోన్‌మీద మాట్లాడుతూ తనయందు విశ్వాసముంచి తనరాక సందర్భంగా ప్రశాంతంగా ఉండవలసిందని అల్జీరియా ప్రజల్ని కోరినట్లుకూడా సలాన్ తెలిపాడు. సలాన్ తనతరఫున కూడా ప్రజల్ని ప్రశాంతంగా ఉండవలసిందని విజ్ఞప్తిచేశాడు. ఉత్తరఫ్రైకన్ స్టేట్ శాంతాంతంలో 15 మంది అల్జీరియా విప్లవకారుల్ని నేడువాతమార్చినట్లుకూడా సలాన్ తన ప్రకటనలో పేర్కొన్నాడు.

అల్జీరియాలో తిరిగి శాంతి భద్రతల్ని నెలకొల్పడానికి ప్రధాని డిగాలీ త్వరలో అక్కడికి వెళ్ళగలరని రేడియోవ్యవహారాలమంత్రి గేమోలే నేడు ఫ్రెంచి జాతీయశాసన సభలో కూడా ప్రకటించారు.

డిగాలీని ప్రధానమంత్రిగాజాతీయ శాసనసభ ఆమోదించిన వెంటనే గత రాత్రి కొత్తఫ్రెంచి మంత్రివర్గ సమావేశం జరిగింది. 55 ని మి పాలు పాటు జరిగిన ఈ సమావేశానికి ఫ్రెంచి ప్రెసిడెంట్ రెనీకోటీ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశం ప్రభుత్వానికి పూర్తి అధికారాలనిచ్చే బిల్లును తయారు చేసింది. అది ఆతరువాత జాతీయ శాసనసభ సంగ్రేజి కమిటీ ముందుంచబడింది. రిఫరెండం ద్వారా రాజ్యాంగాన్ని పునఃపరిశీలించడానికి అవకాశమిచ్చే ఒక ఆర్టికల్‌ను సంస్కరించాలని కూడ ప్రతిపాదించబడింది.

ఓట్ల వివరాలు

ఫ్రెంచి జాతీయ శాసనసభలోని మెజారిటీ సోషలిస్టులు డిగాలీ అధికారానికి రావడానికి వ్యతిరేకంగా ఓటు చేశారు, అనుకూలంగా 42 గురు, వ్యతిరేకంగా 49 మంది ఓటుచేశారు. నల్గురు ఎటూఓటువేయలేదు. కమ్యూనిస్టులు 141 మందీ డిగాలికి వ్యతిరేకముగా ఓటుచేశారు.

అమెరికాలో హర్షం

వాషింగ్‌టన్, జూన్ 2: జనరల్ డిగాలిని ఫ్రెంచి జాతీయ శాసనసభ ప్రధానిగా ప్రకటించినందుకు అమెరికా ప్రజలు సంతృప్తిని ప్రకటించారని వైట్ హౌస్ ప్రతినిధి తెలిబుచ్చారు. యీ విధంగా ఫ్రెంచి మంత్రివర్గం క్లిష్టత తొలగిపోయినందుకు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఉన్న గెట్టిస్‌బర్గు వ్యవసాయక్షేత్రంవద్దకూడా ఇట్టి ప్రకటన చేయబడింది.

ప్రత్యేకాధికారాలు

జాతీయ శాసనసభ యూనివర్సల్ సఫ్రేజ్ కమిటీ రాత్రిఅంతా సమావేశమై ప్రత్యేకాధికారాల చట్ట ప్రతిపాదనను ఆమోదించినది. అనుకూలంగా 20, వ్యతిరేకంగా 17 ఓట్లు వచ్చినవి.

హెలికాప్టరుకూలి ఆరుగురి మృతి

బోస్టన్ (టెక్సాస్), జూన్ 2

మెక్సికో జలసంధిలో ఆదివారము నాడు ఒక హెలికాప్టరు కూలిపోయిన ప్రమాదంలో అందులో ఉన్న ఆర్గురూ చనిపోయారు.

ఢిల్లీ-మాస్కో విమాన సర్వీస్

ఒప్పందంపై ఉభయ ప్రభుత్వ ప్రతినిధుల సంతకాలు

న్యూఢిల్లీ, జూన్ 2

ఢిల్లీ-మాస్కో నగరాల మధ్య నేరుగా విమానయాన సౌకర్యాన్నికల్పిస్తూ ఈవేళ భారత, సోవియట్ ప్రభుత్వ ప్రతినిధులు ఒక విమానయాన ఒప్పందంపై సంతకాలు ఉంచారు.

ఈ ఒప్పందం తత్క్షణమే అమలులోకి వస్తుంది. ఒప్పందంపై రష్యాతరఫున ఏవియేషన్ ఛీఫ్‌మార్షల్ పి.ఎఫ్. జిగారేవ్, భారత ప్రభుత్వం తరఫున కమ్యూనికేషన్‌ల కార్యదర్శి ఎం.ఎం. ఫిలిప్ సంతకాలుంచారు.

ఈ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఏరిండియా ఇంటర్నేషనల్ విమానాలు, ఏరోఫ్లాట్ విమానాలు ఢిల్లీ-మాస్కోల మధ్య వారానికొకసారి రాకపోకలు జరుపుతాయి. ఢిల్లీ, అమృతసర్- తాష్కెంట్-మాస్కో యీ సర్వీసు రూటుగా నిర్ణయించబడినది.

రష్యాప్రభుత్వం వాడే ఏరోఫ్లాట్ కంపెనీ విమానాలు ఢిల్లీ-మాస్కోల మధ్యగల 8 వేల మైళ్ళ దూరాన్ని 6 న్నర గంటల్లో ప్రయాణంచేస్తాయి. ఇండియావాడే ఏరిండియా ఇంటర్నేషనల్ విమానాలు ఈ దూరాన్నే 13 న్నర గంటలలో ప్రయాణం చేస్తాయి.

ఢిల్లీ-మాస్కో ప్రయాణానికి టూరిస్టు తరగతి రేటు రు. 857, మొదటి తరగతి రేటు రు. 1857.

గుంటూరు హైలెవల్ ఛానలుకుకోటిన్నర మంజూరీ

అభివృద్ధి పన్నుగా 50 లక్షల 20వేలు చెల్లించాలని నిబంధన

(స్వ-వి)

గుంటూరు, జూన్ 2

కృష్ణానదినుండి తాడేపల్లి గుండా ఒక హైలెవల్ ఛానల్ కావలెనను గుంటూరు తాలూకాలోని మెట్టప్రాంతాల రైతులు చిరకాలంగా గావిస్తున్న అభ్యర్థనను పురస్కరించుకొని ఆ స్కీము అమలునకు కోటియాభయి లక్షలు మంజూరిచేసి, అందులో అభివృద్ధిపన్ను క్రింద ప్రభుత్వానికి ఆ ప్రాంతంలోని రైతులు 50 లక్షల 20 వేలు చెల్లించాలని ఉత్తర్వులు చేయబడినట్లు శ్రీ తెల్లాకుల జాలయ్య (ఎం-ఎల్-ఏ) మా విలేఖరితో మాట్లాడుతూ అన్నారు.

పన్నును చెల్లించు విధానం గూర్చి నిర్ధారణ చేయవలసిందిగా ప్రభుత్వం వారు శ్రీయుతులు తెల్లాకుల జాలయ్య, మేకాకోటిరెడ్డి, మేడూరినాగేశ్వరరావు (ఎం-ఎల్-ఏలు) లతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. పన్నును ఏ విధంగా, ఎన్ని వాయిదాలమీద చెల్లించవలసిందీ రైతాంగం ప్రభుత్వానికి తెలియ జెప్పుకోవలసియున్నది.

ఈ విషయంలో రైతుల అభిప్రాయం ఎలాఉన్నదీ కనుక్కొని, ప్రభుత్వానికి తెలియ జేయటానికిగాను జూన్ 15వ తేదీ లోపుగా ఒకరైతు మహాసభ ఏర్పాటుకాబడుచున్నది. ఈ లోగా రైతులుగూడా ఆయా ప్రాంతాల్లోసభలుపెట్టుకొని ఒకనిర్ణయానికి రావాలని, అలా చేయటంవలన ఎంతో ప్రయోజనం ఉన్నదనీ శ్రీ జాలయ్య ఎం. ఎల్. ఎ. అన్నారు.

ఈ పథకం అమలునకువస్తే గుంటూరుజిల్లాలో అదనంగా 10 వేల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంది. అంతేగాక ఈకాలువ ప్రవహించు ప్రదేశంలోని ప్రజలకు మంచి నీటి కరువుగూడా తొలగిపోతుంది. ఈపథకం ఈరెండు విధాల ఉపయోగపడుతుంది గనుక దీనికిగల ప్రాధాన్యం అత్యధికం అని చెప్పటంలో అతిశయోక్తి లేదు.

ఈ పథకం అమలు జరగటానికి అటురైతులు, ఇటు ప్రభుత్వం ముందంజవేయాలని, అప్పుడే ఈ పథకం వలన త్వరలో సత్ఫలితాలు కనపడగలవని జాలయ్యఅన్నారు.

గుంటూరు, కృష్ణా, నెల్లూరు జిల్లాల స్థానికసంస్థల నియోజక వర్గాలకు ఈ క్రిందివారు పోటీచేయుచున్నారు (ఉపసంహారణలు జరిగిన తరువాత నికర జాబితాలోని పేర్లు ఇవి.)

శ్రీయుతులు కె.సి.పి.పి.పి. సాంబిరెడ్డి, కొల్లా వెంకయ్య, గుళ్ళపల్లి పున్నయ్యశాస్త్రి. దండమూడి దశరథరామయ్య, పెద్లేటి వెంకట కృష్ణారెడ్డి పొన్నలూరి వీరరాఘవరెడ్డి బొజ్జా ఆది నారాయణ, మాగంటి అంకినీడు మానికొండ సూర్యావతి, వెంగళ్ల సత్యనారాయణ.

నలుబది సంవత్సరములుగ గ్రంథాలయోద్యమమునందు కృషి గావించుచున్న ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘమువారి సేవలుగుర్తించి, ఏర్పడనున్న ఎగువ శాసన సభలో ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యకర్తలకు రెండు స్థానములు యివ్వించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘమువారిని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని అభ్యర్థించుచూ సరస్వతీ గ్రంథాలయములో జరిగిన గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘ కార్యవర్గ సమావేశములో తీర్మానము గా విం చ బ డిం ది. సమావేశమునకు సంఘ అధ్యక్షులు శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త అధ్యక్షత వహించారు.

ప్రథమములో కీ॥ శే॥ మౌలానా అబ్దుల్ కలాంఆజాద్,మహర్షి బులుసు సాంబమూర్తి, డాక్టరు ఖాన్ సాహెబ్ గార్ల మరణమునకు విచారము వెలిబుచ్చుచూ, జోహార్లు అర్పించారు.

కార్యవర్గమునకు శ్రీ శ్యామల గోపాలరెడ్డి, మోపర్తి శివరామ కృష్ణయ్యగార్లను కోఆప్టు చేసుకోవడమయినది.

గాలి దుమారంలో 5గురి మరణం

రాజమండ్రి వద్ద గోదావరిలో బోటుప్రమాదం, క్వారీగుంటలో కూలి ఒకరి మృతి

రాజమండ్రి, జూన్ 2

గతశుక్రవారం రాత్రి, ఇక్కడికి సమీపంలో గోదావరి నదియందు అకస్మాత్తుగా గాలిదుమారం రేగి ఒక పడవ మునిగిపోయినందున ఒక కుటుంబంలోని నల్గురు చనిపోయారు.

ఈ గాలిదుమారం సందర్భంగా ఆ సమయంలో గోదావరిలో ప్రయాణం చేస్తున్న పడవలో 14 మంది ఎక్కి ఉన్నారు. వీరిలో 5 గురు బోటున రంగులు కూడా కలరు. అకస్మాత్తుగా నదిలో ప్రళయవాయువు రేగినందున పడవ తలక్రిందులైంది. ఒక్క నల్గురు తప్ప మిగిలిన వారంతా వడ్డుకు యీదుకొని రాగలిగారు. వీరంతా కాతేరు గ్రామంవద్ద గోదావరి వడ్డు చేరుకున్నారు.

చనిపోయినవారు వెలిచె సూర్యనారాయణ ఆయనభార్య, 12 సంవత్సరాలు 10 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు సంతానం. వీరు కురుమదేవం గ్రామానికి చెళ్ళుతున్నారు.

ఈ గాలి దుమారానికి రాజమండ్రిలోను, ఆ పట్టణ పరిసరాల్లోనూ చాలాచెట్లు కూకటివ్రేళ్ళతో పెళ్ళగిలి కూలిపోయాయి, అనేకమైన గుడిసెలు కూడా కొట్టుకుపోయాయి-

అదే గాలిదుమారంలో ఆ సాయంత్రము రాజమండ్రి క్వారీగుంటలోపడి కొత్తపల్లి వెంకయ్య అనే క్వారీ వర్కరు చనిపోయాడు. ఆతడు క్వారీనుండి ఇంటికి పోబోతుండగా యీ గాలి రేగింది. ఆగాలి వేగాని కాతడు కొట్టుకుపోయి క్వారీ గుంటలోపడి ప్రాణాలు విడిచాడు.

ఈ గాలి దుమారానికి ఇక్కడికి రెండుమైళ్ళ దూరానగల రామదాసుపేటలో 150గుడిసెలు ఎగిరిపోయాయి కూడా. రాకిడ్డంగా అనేక చెట్లు పడి రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి.

(యు. పి. ఐ.)

అర్హులు బరువరకూ ఎకానమీ కమిటీ పని

హైద్రాబాద్, జూన్ 2

రాష్ట్రార్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన ఎకానమీకమిటీ ఈ సంవత్సరం అక్టోబరువరకూ పని కొనసాగించగలదని ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది.

అకామడేషన్ కంట్రోలర్‌గా శ్రీ నర్సింగరాజ్

హైద్రాబాద్, జూన్ 2

హైద్రాబాద్ (పశ్చిమ) డిప్యూటీ కలెక్టర్ బాధ్యతలతోపాటు అకామడేషన్ కంట్రోలర్‌గా కూడ శ్రీ నరసింగ రాజ్ పనిచేయాలని రాష్ట్రప్రభుత్వము ఉత్తర్వు చేసింది.

అల్జీరియా బిల్లుకు ఫ్రెంచి పార్లమెంటుఆమోదం

సభలో రాజ్యాంగ సవరణ ముసాయిదా ప్రతిపాదన

ప్యారిస్, జూన్ 2

ఈవేళ ఫ్రెంచిజాతీయసభ, ఫ్రెంచి రిపబ్లిక్ కౌన్సిల్ (ఉభయ సభలు) లు డిగాలీ ప్రధానిగా ఏర్పడిన నూతన ఫ్రెంచిప్రభుత్వానికి ప్రత్యేకాధికారాలను దత్తంచేస్తూఅల్జీరియా బిల్లును ఆమోదించాయి.

పిరీపిల్లిమ్లిన్ ప్రభుత్వానికి యీ అధికారాలిస్తూ ఫ్రెంచి పార్లమెంటు ఆమోదం తెలిపిఉంది, ఆ ఆమోదం యీ ప్రభుత్వానికి కూడా వర్తింపజేయడం జరిగింది. కాని ఫ్రెంచి విధానం ప్రకారం ప్రభుత్వం మారినప్పుడెల్లి తిరిగి క్రొత్తగా ఆమోదం ప్రకటింపబడుతూ ఉండాలి. ఆ విధానం ప్రకారం నేడు ఫ్రెంచి జాతీయసభలో అల్జీరియా బిల్లుకు అనుకూలంగా 337 ఓట్లు, ప్రతికూలంగా 199 ఓట్లువచ్చి బిల్లు ఆమోదింపబడింది. ఆ తర్వాత ఫ్రెంచి సెనేటులోకూడా ముప్పావు గంట చర్చతోనే అల్జీరియా బిల్లు అనుకూలంగా 269, ప్రతికూలంగా 28 ఓట్లువచ్చి ఆమోదించబడింది.

ఓటింగ్ పిమ్మట పార్లమెంటు వాయిదా పడింది. కాని ఓటింగ్ హక్కుల కమిటీమాత్రం సమావేశమై ఆరునెలలపాటు ప్రభుత్వానికి సర్వాధికారాలు యిచ్చే ప్రకరణికను సమాలోచించింది.

రాజ్యాంగ సవరణ ముసాయిదా

డిగాలీ ప్రభుత్వం నేడు ఫ్రెంచి రాజ్యాంగ సవరణ ముసాయిదాను ఫ్రెంచి జాతీయసభకు అందజేసింది. ప్రభుత్వము- పార్లమెంటు కమిటీల మధ్య సన్నిహిత సమన్వయం కలదాలను యీ ముసాయిదా ఉద్దేశిస్తున్నది. ఈ ముసాయిదాను ఉభయ సభలకు చెందిన ఆయాకమిటీలు పరిశీలిస్తాయి. నిన్న డిగాలీ ప్రసంగంలో ఉన్న అంశాలాధారంగానే ఈముసాయిదా పంపబడినట్లు తెలుస్తున్నది. సెనేట్ సలహాలతో మంత్రివర్గం తయారు చేసిన యీ ముసాయిదా రిఫరెండానికి పెట్టబడుతుంది. ఫ్రెంచి రాజ్యాంగం 1946లో తయారయిన తరువాత మొదటిసారి 1954 డిసెంబర్‌లో సవరించబడింది.

ట్యునీషియా ఫిర్యాదుపై భద్రతా సంఘ సమావేశం

అల్జీరియా పరిస్థితివల్ల తమకు ప్రమాదమనీ, ట్యునీషియా దురాక్రమణమాటేలేదనీ ఉభయ పక్షాల వాదన

న్యూయార్కు, జూన్ 2

ఫ్రెంచిసేనలు దురాక్రమణ కొనసాగిస్తున్న అంశంపై ట్యునీషియా కావించిన ఫిర్యాదును తిరిగి దానికి ప్రతిగా ట్యునీషియా అల్జీరియా విప్లవకారులకు సాయంచేసి ఫ్రెంచి ఫిర్యాదును పరిశీలించే నిమిత్తం జి.ఎం.టి. 1530 లకు ఐక్యరాజ్య సమితి భద్రతాసంఘ సమావేశం ప్రారంభమైంది.

జాతీయ చైనా ప్రతినిధి టింగ్ ఫూసియాంగ్ అధ్యక్షత వహించాడు.

చర్చలేకుండానే యీ రెండు అంశాలతో కూడిన అరెండా ఆమోదింపబడింది.

ట్యునీషియాలో ఫ్రెంచి దురాక్రమణ అంటూ ఏమీలేదని ప్రస్తుతం ఉభయపక్షాలమధ్య సంప్రదింపులు సాగుతున్నాయనీ ఫ్రెంచి ప్రతినిధి జారెస్ పికాట్ అన్నాడు.

ట్యునీషియా ప్రతినిధి మోగిస్లిం మాట్లాడుతూ అల్జీరియాలో ప్రజారక్షణ సంఘాలపర్యాటుజరిగి భయోత్పాత స్థితిఏర్పడినా పరిస్థితులు వాటి అంతటఅవే సర్దుకోకుండా ఉంటాయా అన్నసమ్మకంతో చాల ప్రశాంతంగా తమచేశం వ్యవహరించిందనీ జాక్వెస్ సౌస్టెలీ, పిరీ ఆంబీల ప్రసంగాల్ని బట్టి చూస్తే అల్జీరియా ప్రజారక్షణ సంఘాలను గురించి ట్యునీషియా కొంచెం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉన్నట్లు స్పష్టపడిందనీపేర్కొన్నాడు.

ఫ్రెంచి ప్రతినిధి ప్రస్తుతం సాగుతున్న ఫ్రెంచి ట్యునీషియా సంప్రదింపులు కొనసాగిస్తే మే 15కు పూర్వం గల సరిహద్దు పరిస్థితులను సమకూర్చవలసిందిగా ట్యునీషియాను కోరాడు. తర్వాత ఆతడు భద్రతాసంఘ సమావేశంవాయిదానుకోరాడు. జి..ఎం.టి. 1900లకు తిరిగి సమావేశం ప్రారంభించబడుతుంది.

SEXA PLEASURE
LEUCORRHOEA CURE
COMPOSITE HERBAL COMPOUND
ZAFSO PRODUCTS
INDIA

సెక్సా ప్లెజరు-లుకోరియా క్యూర్

(తెల్లబట్ట) వివాహిత స్త్రీలకు మాత్రమే కుసుమ వ్యాధిని నివారించిన స్త్రీ మర్మావయవకండరాలను బలపరుచును.

ఫలితములు గ్యారంటీ.

రాయచూర్‌లో స్టాకిస్టు:- మహ్మద్ ఖాదర్ వలిసహాబ్, కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు, నిజామాబాద్‌లో:- వి. జాలయ్య అండ్ సన్స్, జనరల్ మర్చంట్స్, గంజ్‌రోడ్. ధర్మాబాద్‌లో:- మహ్మద్ ఉస్మాన్ అబ్దుల్ గని, కెమిస్టు అండ్ డ్రగిస్టు. తాండూరులో స్టాకిస్టు:- సేఠ్ హాపీమహ్మద్ అబ్దుల్ కరీమ్, కెమిస్టు అండ్ డ్రగిస్టు అండ్ జనరల్ మర్చంట్. కరీమ్‌నగర్‌లో స్టాకిస్టు హైహింద్ మెడికల్ స్టోర్స్ కెమిస్టు అండ్ డ్రగిస్టు వరంగల్‌లోస్టాకిస్టు:-రవలింగయ్య మెడికల్ స్టోర్స్. మంచరియాల్‌లో స్టాకిస్టు:- మిస్రా అండ్ రేనివా మెడికల్ స్టోర్. హైదరాబాద్‌లో స్టాకిస్టు: కింగ్ అండ్ కో, నయాపూల్ సోల్ ఏజ

గోరంట మండల కాంగ్రెసు సభలు

భూగరిష్ఠ పరిమితినిగూర్చి తీర్మానం

గోరంట, జూన్ 2

సూర్యాపేట తాలూకాకు చెందిన గోరంట మండల కాంగ్రెసు సర్వసభ్య సమావేశం చిల్పకుంట్ల గ్రామంలో గత 25వ తేది మండలకాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ ఏరాం నర్సయ్య అధ్యక్షతన జరుపబడింది.

ఈ సందర్భంలో తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి. వి. సీతారాంరావు, యడ్ల గోపయ్యమాజీ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సి. తిర్మల్ రావు, డా॥ జి. హెచ్. వి. శర్మ కానాగార్లు సమావేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఇదే సందర్భంలో చిల్పకుంట్ల స్థానికంగా "ఆదర్శ గ్రంథాలయం" అనే పేరుతో ఏర్పరచుకున్న గ్రంథాలయాన్ను శ్రీ టి. వి. సీతారాంరావుగారు ప్రారంభించారు. చిల్పకుంట్లలో సీతారాంరావుగారికి బ్యాండు మేళాలతో ఘనమైన స్వాగతం ఒసంగబడింది.

తర్వాత మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీరాం నర్సయ్యగారి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరుపబడింది. కార్యకర్తల సమావేశంలో శ్రీయుతులు టి. వి. సీతారాంరావు, యడ్ల గోపయ్య, సి తిర్మల్ రావు, డా॥ శర్మ, కానా, టి, వి. కృష్ణమాచార్య, టి. మశ్చారు, యం, ఆర్. ఆచార్యులు మొదలగువారలు కాంగ్రెసు అభివృద్ధిగూర్చి కార్యక్రమ విస్తరణగూర్చి క్రమశిక్షణగూర్చి సంభాషించారు. ఈ సందర్భంలో తాలూకా అధ్యక్షులు శ్రీటి.వి. సీతారాంరావుగారికిమండల కాంగ్రెసుకార్యదర్శి శ్రీవి.సోమయ్యగారు సన్మానపత్రం సమర్పించారు. తాలూకా మాజీఅధ్యక్షులు శ్రీరౌతు రాజేశ్వరరావుగారు సమావేశ విజయాన్ని కోరుతూ కార్యకర్తల్లో కార్యదీక్ష క్రమశిక్షణను కోరుతూ పంపిన సందేశాన్ని రాంనర్సయ్యగారు చదివి వినిపించారు.

సమావేశంలో భూగరిష్ఠ పరిమితి ఇదివరలో హైద్రాబాద్ ప్రభుత్వం నిర్ణయించిన రు. 9600ల మేరకే స్థిరపరుపాలని 1956-57 సం॥ రముల మొదళ్ళపన్ను వెంటనే యిప్పించాలని మరియు జాతీయ గీత పాఠశాల మిశ్రసంఘ విస్తృతినికోరుతూ మూడు తీర్మానములు ఏకగ్రీవంగాఆమోదించబడినవి.

శ్రీరాం నర్సయ్యగారి అధ్యక్షతన జరుపబడిన బహిరంగసభలో మండల ప్రాంతాలమంది బహుళ ప్రజానీకం పాల్గొన్నది. సమావేశంలో శ్రీయుతులు టి. వి. సీతారాంరావు, యడ్ల గోపయ్య, తిర్మల్ రావు, కానా, కృష్ణమాచార్య, డా॥ శర్మగార్లు ఉపన్యసించారు.

ఉస్మానియా వైద్యకళాశాల

హైద్రాబాదు, జూన్ 2

హైద్రాబాదులోని ఉస్మానియా వైద్యకళాశాల 1958 జూన్ 16వ తేదీనుండి తిరిగి ప్రారంభించబడుతుంది. మూడవ, నాల్గవ సంవత్సర తరగతుల విద్యార్థులకూ, చివరి సంవత్సర తరగతి విద్యార్థులకూ క్లినికల్ కోర్సులు మామూలు పద్ధతిలో జూన్ 1వ తేదీనుండి ప్రారంభమయినవి.

ఆంధ్ర ప్రదేశ్
హైద్రాబాద్

యొక్క అనేక

మంత్రులు, కార్యదర్శులు జడ్జీలు మొహతేమీములు, సెషన్సు జడ్జీలు, కమీషనర్లు, కలెక్టర్లు, డివ్యూటీ కలెక్టర్లు, మున్సిఫ్ లు, మేజిస్ట్రేటులు, తహశీల్దార్లు, సివిల్ సర్జనులు, కంటి సర్జనులు, మెడికల్ ఆఫీసర్లు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, కాలేజీ ప్రొఫెసరులు మరియు విద్యార్థులే

కాక

దేశపు వ్యాపార వృత్తి గల వారు మరి ఇతరులు కూడా

డాక్టర్

ఎస్. ఎం. లుఖ్మాన్

(కంటి చికిత్సా ప్రవీణులు)

యొక్క లాభకరసేవ, అనుభవములను ప్రశంసించినారు. మీరును మీ కంటి యొక్క ఆశక్తతను పరీక్షించుకొనుటకు పైడాక్టరుగారి సలహా పొందుటకు ఈ క్రింది అడ్రసుకు వచ్చి సంప్రదించగలరు.

మేనేజర్ బోరూం కాంట్రాక్టరు

హెడ్ ఆఫీస్:

జనతా ఆప్టిక్స్

టెలిఫోన్ నెం. 5141

మురళీధర్ బాగ్ లైన్

నిజాంషాహీరోడ్.

బర్మాషెల్ పెట్రోలుపంపు ఎదుట

బ్రాంచి ఆఫీసు- పాతబోరూం

సుల్తాన్ బజార్.

ఫోన్ నెం: 5277.

హైద్రాబాద్- (ద)

విళంబి సం॥ జ్యేష్ఠ బ॥ విదియ
రా. 10-17 మూల రా 10-19
ఉ. వ. 7-2 మొ. 8-24 వరకు
రా. వ. 8-47 మొ 10-19 వరకు
(శాలివాహన శకము: 18-8-1880
1958 జూన్ 3 మంగళవారము)

"రాజనీతి"

"రాజనీతి అన్నిటికంటె చివర రాగలదు. అది దేవాలయ శిఖరము వంటిది. పునాది లేకుండ దేవాలయ నిర్మాణము జరుగజాలదు. నైతిక అధిష్ఠానమే పునాది. ఆర్థిక రంగము మందిరము. రాజనైతిక రంగము కలశము."

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 జూన్ 3

మంగళవారము

ఫ్రాంసులో నూతన ప్రభుత్వము

ఫ్రాంసులో జనరల్ డీగాలి ప్రధాన మంత్రిగా నూతన ప్రభుత్వ స్థాపన జరిగినది. డీగాలి మంత్రి వర్గములో ఇద్దరు మాజీ ప్రధానులు చేరినారు. జాతీయ అసెంబ్లీ డీగాలి ప్రధాన మంత్రిత్వము నకు ఆమోదము ప్రకటించినది. ఈ సంఘటనలు ఇట్లు జరుగవని కొన్ని వారాల నుండి భావించబడుచున్నది. కావున ఇందులో ఆశ్చర్యములేదు. ఆరు నెలలవరకు సర్వాధికారాలు కావలెనని జనరల్ డీగాలి ప్రకటించినారు. ఈ ఆరు నెలలలో ఫ్రాంసు రాజ్యాంగమున కావలసిన మార్పులను చేయుటకు కృషి జరుగగలదని ఆయన ప్రకటించినారు. ఈ సందర్భములో ఆయన మూడు అంశాలను ఉద్ఘాటించినారు. ఒకటి, సర్వాధికారాలకు మూలము దేశములోని సమస్త జనుల వోటింగ్ హక్కు. రెండు, శాసన నిర్మాణాధికారమును మరియు శాసనాల అమలు అధికారమును వేరు చేసి, యీ రెండు శాఖలను విడివిడిగా నుంచుట. మూడు, పార్లమెంటుకు బాధ్యత వహించు ప్రభుత్వము. ఈ మూడు అంశాలను పరిశీలించినప్పుడు, వయోజన వోటింగ్ హక్కుమీద ఆధారపడిన పార్లమెంటరీ ప్రజాస్వామికమునకు అనుగుణమైన రాజ్యాంగము ఫ్రాంసుకు ఉండవలెనని డీగాలి భావించుచున్నట్లు స్పష్టమగుచున్నది.

ప్రస్తుతము జనరల్ డీగాలికి ఆయన తన ప్రసంగములో కోరిన రీతిగా ఆరునెలల వరకు సర్వాధికారాలు సంక్రమింపజేయుట జరుగగలదని చెప్పవచ్చును. మొట్టమొదలు డీగాలి విషయమై అంత అనుకూలముగా లేని సోషలిస్టు పక్షము వారుగూడ అధికస్థాయిలో ఆయన ప్రధాన మంత్రిత్వము తుదకు ఆమోదించినారు. ఆయనకు వ్యతిరేకముగా నున్న ముఖ్య రాజకీయపక్షము, కమ్యూనిస్టు పక్షము, డీగాలి ప్రధాన మంత్రిత్వము నియంతృత్వమునకు దారితీయగలదని కొందరు భావించుచున్నారు. సహజముగా డీగాలి ప్రవృత్తి నియంతృత్వ ప్రవృత్తి. అందు చేత ఆయన యీఆరు నెలల గడవును, తననియంతృత్వమును సుస్థిరముగా వించుకొనుటకు ఉపయోగించగలడని భావించుచున్నారు. ప్రస్తుతము డీగాలి ప్రసంగములో ఇటువంటి అనుమానాలకు అవకాశము కనుపించుటలేదు. అయినను అధికార వ్యామోహము చాలచెడ్డది. అందులోను నిరంకుశ పరిపాలనకు అలవాటుపడిన సేనానాయకుని చిత్తవృత్తిని గూర్చి వేరుగా వివరించవలసిన అవశ్యకతలేదు. కావున జనరల్ డీగాలి యేవిధముగా వ్యవహరించగలడో చూడవలసియున్నది. దానిపైననే ఫ్రాంసు భవిష్యత్తు చాలమట్టుకు ఆధారపడియున్నది. ఫ్రాంసు పూర్వప్రాభవమును తిరిగి సాధించవలెనను ఆకాంక్ష గలవాడు జనరల్ డీగాల్ - అయితే యీ పని ప్రస్తుత పరిస్థితులలో మిక్కిలి కష్టసాధ్యము. సకల ప్రపంచానికి సౌభ్రాతృత్వము,స్వాతంత్ర్యము సమానత్వము అను సందేశమునిచ్చి, నాలుగవ రిపబ్లిక్‌గా ప్రఖ్యాతి గాంచి ప్రజాస్వామికమునకు ఆటపట్టుగా కీర్తినొందిన ఫ్రాంసు రాజకీయ భవిష్యత్తు యెట్లు రూపొందగలదో చూడవలసియున్నది.

జనరల్ డీగాలి సర్వవిధాలైన విశిష్టమైన వ్యక్తి. ఈయన ఫ్రాంసు రాజ్యాంగ రథమునకు సారథ్యము వహించు విధానము మప్రపంచ మంతయును, కుతూహలముతో పరిశీలించుచున్నది. ఈనాడు, యెంత బలహీనమైనప్పటికిని, యెన్ని సమస్యలతో ఉక్కిరిబిక్కిరి యగుచున్నప్పటికిని, ఫ్రాంసు అగ్రరాజ్యాలలో లెక్క అయిరోపా ఖండముమీద యేర్పాటు గావించిన వివిధ సైనిక సమాఖ్యలలో ఫ్రాంసు సభ్యత్వము వహించియున్నది. జనరల్ డీగాలి యీ సైనిక సమాఖ్యల పట్ల అంత సుముఖుడు కాడని తెలియుచున్నది. ఫ్రాంసు దేశము ఇతర దేశాలను అనుసరించుచు తద్దినము పెట్టువాని తమ్మునివలె ప్రాధాన్యత లేకయుండుట జనరల్ డీగాలికి యిష్టముకాదని కూడ తెలియుచున్నది. అందుచేత ఆయన నాయకత్వమున ఫ్రాంసు దేశానికి అమెరికా మొదలైన దేశాలతో యేవిధమైన సంబంధాలు ఉండగలవో చూడవలసియున్నది. ఫ్రాంసు దేశ చరిత్రలో అత్యంత క్లిష్ట పరిస్థితులయందు జనరల్ డీగాలి నాయకత్వము వహించినాడు. ఈ క్లిష్ట పరిస్థితులలో వివిధ సమస్యలను పరిష్కరించుటయందు ఆయన యేవిధముగా వ్యవహరించగలడో యెంతవరకు కృతకృత్యుడు కాగలడో సత్వర భవిష్యత్తు నిర్ణయించగలదు.

కంపోస్టు ఎరువు తయారు పథకం

హైద్రాబాదు, జూన్ 1

గ్రామాలలో కంపోస్టు ఎరువు తయారు చేయుటకు స్థానికంగా లభ్యమయ్యే ఎరువులను ఎక్కువగా వినియోగించుకొనుటకై భారతప్రభుత్వం ఒక పథకాన్ని సూచించి, దానిని అమలు పరచవలసిందని రాష్ట్రాలను కోరింది. స్థానికంగా లభ్యమయ్యే అన్ని ఎరువు పదార్థాలను జాగ్రత్తచేసి వినియోగించుకోవటం, వానిని అన్ని ఎస్.ఇ.ఎస్.,సి.డి. బ్లాకులలోనూ శాస్త్రీయవిధానాల ద్వారా కంపోస్టు చేయటం యీ పథకం యొక్క ఉద్దేశం. ప్రస్తుతం ఒక్కొక్క పశువుకు ఒక టన్ను ఎరువు లభిస్తున్నది దీనిని రెండుటన్నులకు పెంచాలని ఉద్దేశం. అంతేకాక ఎరువులలోని సత్రజని పాలును అర నుండి 1 శాతానికి పెంచి కూడా సంకల్పం.

అణ్వాయుధ పరీక్షల నిలుపుదల సమస్య

ఐక్ ప్రధానికి కృషేవ్ సమ్మతి

మాస్కో, జూన్ 2

అణ్వాయుధ పరీక్షల నిలుపుదల కంట్రోలు పద్ధతులగూర్చి నిపుణుల మధ్య సంప్రదింపులు జరిపే ప్రతిపాదనకు సోవియట్ ప్రధాని కృషేవ్ అంగీకరించారు.

ఈ విషయమై యునైటెడ్ స్టేట్సు అధ్యక్షునికి మే 30న కృషేవ్ వ్రాసిన లేఖ పత్రికలకు విడుదల చేయబడినది.

నిపుణులు ఈఅంశంపై తమ సంప్రదింపులుమూడువారాలలోముగించి సిఫారసులనుతమ ప్రభుత్వాలకు అందచేయవచ్చునని కృషేవ్ తమ లేఖలో పేర్కొన్నారు. సంప్రదింపులలో సోవియట్ యూనియన్ అమెరికా నిపుణులతోపాటు బ్రిటన్, ఫ్రాన్సు ప్రతినిధులు పాల్గొనడాన్ని తాము వ్యతిరేకించడం లేదని అయితే వీనిలో జకోస్లవేకియా, పోలెండ్, ఇండియా తదితర దేశాలనిపుణులనుగూడపాల్గొననివ్వాలని కోరుచున్నారు.

సంప్రదింపులు జనివాలో జరుగడంలో తమకు అభ్యంతరం లేదని అయితే అంతకన్నా మాస్కోలో జరుగడం ఇంకా బాగుండగలదని అభిప్రాయ పడినారు. ఈ సమావేశానికి అవసరమైన అన్నిసౌకర్యాలనుతాము కల్పించగలమని హామీఇచ్చారు.

ఉద్రిక్త ప్రజలపైపోలీసు లాఠీఛార్జి

జైపూర్‌లో సంఘటన

జైపూర్, జూన్ 2

లక్ష్మణగర్‌లో నిన్న సుమారు వెయ్యిమంది ఉద్రిక్తప్రజలపై పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు

పోలీసు అధికారిని తొలగించాలని కోరుతూ వెయ్యిమంది ఊరేగింపు తీశారు. ఆ పోలీసు అధికారి అంతకుముందు కొందరిని అరెస్టుచేసి పోలీసుస్టేషన్‌లో వారిని కొట్టినట్లు ఆరోపించబడుతున్నది.

ఈవార్త త్వరితగతిని పట్టణమంతా వ్యాపించినది. వెంటనే వేలాది పోలీసు స్టేషన్ ముందు చేరి ఆపోలీసు ఉద్యోగిని తొలగించాలని అర్భాటించారు.

పరిస్థితి విషమించడంలో పోలీసులు మొదట లాఠీప్రయోగం చేసి ఆతర్వాత బాష్పవాయు ప్రయోగంతో ప్రజల్ని చెదరగొట్టారు. ఉన్నత పోలీసు అధికారులు వెంటనేవచ్చారు కొందరు పోలీసు వారితోసహా 12 మందికి గాయాలైనవి.

నగరంలో కలరా నిరోధానికి చర్య

మామిడిపండ్ల మార్కెట్లపై మునిసిపల్ ఉద్యోగులదాడి

హైద్రాబాద్, జూన్ 2

కలరాను నిరోధించడానికిగాను మునిసిపల్ ఆరోగ్య బృందంవారు నిన్న పంజ్ మొహల్లా మున్నగుచోట్ల మామిడిపండ్ల మార్కెట్లపై దాడిచేసి కొన్ని మామిడిపండ్లను స్వాధీనపర్చుకొన్నారు.

తొళ్ళ సాంకేతిక విజ్ఞానంలో డిప్లోమా

భారత ప్రభుత్వ పరిగణన

న్యూఢిల్లీ, జూన్ 2

తొళ్ళ సాంకేతిక విజ్ఞానంలోశిక్షణ పొందిన వారికి బొంబాయి ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ బహూకరించే డిప్లొమాను తొళ్ళపదును చేయడంలో శిక్షణ పొందినవారికి పశ్చిమబెంగాల్ ప్రభుత్వ పారిశ్రామికశాఖ బహూకరించేసర్టిఫికెటును గుర్తించాలనిభారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈఅర్హతలు కలిగినవారు కేంద్ర ప్రభుత్వ కొలువులో తొళ్ళవిజ్ఞాన రంగంలో చిన్న తరగతి ఉద్యోగాలు పొందవచ్చును.

ఉస్మానియా వైద్యకళాశాల విద్యార్థుల వినోదయాత్ర

హైద్రాబాద్, జూన్ 2

ఉస్మానియా వైద్యకళాశాలకు చెందిన 150 మంది విద్యార్థులు సిలోన్‌లో పర్యటించి మే 31వ తేదీన నగరానికి తిరిగి వచ్చారు:

వారుసిలోన్‌లో ఉండగానే తమిళ-సింహళ భాషా వివాదాలు జరిగినవి. ఈ ప్రతినిధి వర్గంలో కొందరు విద్యార్థులు తమిళం మాట్లాడడం చూసి సింహళ ప్రజలు వీరిపై విరుచుకొని పడినారట ఆతరువాత విద్యార్థిబృందమని తెలుసుకొని వారు విడవగా వీరు ఎట్టి నష్టానికీ గురి కాకుండానే తిరిగి వచ్చారు.

వరదలేలేకుంటేజాతీయ ఆదాయం మరో నూరు కోట్లు పెరిగే అవకాశం

కానివరదలు రాకుండా చేయడం అసాధ్యమని ఉన్నతస్థాయి సంఘాభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 2

వరదల నివారణ చర్యల దృష్ట్యా వరదలనేవి అసలు రాకుండా చేయడం సాధ్యంకాదని భారత ప్రభుత్వ ఇరిగేషను మంత్రిత్వశాఖ వరదల నిరోధ చర్యల పరిశీలనకు నెలకొల్పిన ఉన్నతస్థాయీ సంఘం తమ శాస్త్రీయ నివేదికలో పేర్కొన్నది

వరదల నివారణ చర్యలను నిర్ణయించడానికి దేశాన్ని మండలాలుగా విభజించాలనీ, ముందు హెచ్చరికలు చేయడానికి నివారణ చర్యలకు ఎక్కువ పెట్టుబడి వ్యయం అవసరం లేదు కాబట్టి అత్యధిక ప్రాధాన్యం యివ్వాలని యీ సంఘం సిఫారసు చేసింది.

భారతదేశంలోని వరదల సమస్యను మూడు రకాలుగా విభజించవచ్చునని అధికవర్షాలవల్ల గట్లుతెగడం వల్ల వరద గమనాలు మార్పుచెందడం వల్ల యీ మార్పులు జరుగుతున్నాయనీ ఆ నివేదికలో పేర్కొనబడింది

భారతదేశంలో వరదలే లేకపోతే జాతీయాదాయం యింకొక నూరు కోట్ల రూపాయలు పెరుగుతుంది. తలసరి సగటునష్టం ఎక్కువగా ఉన్నదని ఆ నివేదికలో స్పష్టపరచబడింది. 1950 నుంచి వరదల్లో అన్నిచోట్లకంటె ఎక్కువనష్టం గంగానదీ ప్రాంతంలోను బ్రహ్మపుత్ర లోయలోను ఎక్కువగా సంభవిస్తున్నది.

అయితే వరదలవల్ల కలుగుతున్న నష్టం యిటీవలి సంవత్సరాలలో పెరుగుతున్నదని చెప్పడానికివీలులేదు. వ్యవసాయ పంటలనష్టం అత్యధికం, తర్వాత వగర గ్రామ ప్రాంతాలలో ఆస్తులకు ఎక్కువ నష్టం సంభవిస్తున్నదట.

రెండు ఆత్మహత్యలు

కోస్గి, జూన్ 2

ఇక్కడ ఒక్కవారంలో రెండు ఆత్మహత్యలు జరిగినవి.

మాన్‌ల ఎల్లయ్య అను అతను వయస్సు 17 సంవత్సరాలు పోలీస్ స్టేషన్‌కు నూరుగజాల దూరంలోగల చెట్టుకు ఉరిపోసుకొనిచచ్చిపోయినాడు, రెండవ ఆత్మహత్య ఇక్కడికి మూడు మైళ్ళ దమ్మపంలోగల దుద్యాలగ్రామంలో జరిగినది. ముస్తాఖ్ తో గీత పారిశ్రామికుడు ఒకరు వివాదపడి ఈ ఆత్మహత్యకు దిగినాడని అంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వరి, జనుము పంటలు

హైద్రాబాద్, జూన్ 1

1957-58 సంవత్సరపు తుది అంచనా నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 121.200 ఎకరాలలో బొంబాయి జనుము వేయబడింది. గత పరివత్సరపు విస్తీర్ణం అంచనా 125000 ఎకరాలు. గత 5 సంవత్సరాల సగటు విస్తీర్ణం 131,500 ఎకరాలు.

కాందిశీకులలో క్షయరోగులు

కేంద్ర ప్రభుత్వపు గ్రాంటులు

న్యూఢిల్లీ, జూన్ 2

పశ్చిమ పాకిస్తాను నుంచి వచ్చిన కాందిశీకులలో క్షయ వ్యాధిగ్రస్తులయినవారి పునరావాసం నిమిత్తం భారతప్రభుత్వం 1958వ సంవత్సరంలో రాజస్థాన్, పంజాబు, బొంబాయి, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలకూ, దేశీయాంగ మంత్రిత్వశాఖకు చెందిన పాంథిక సంక్షేమ, పునరావాస కల్పన డైరెక్టరు కార్యాలయానికి గ్రాంటులు మంజూరు చేసింది.

రాజస్థాన్ ప్రభుత్వానికి 89 వేల రూపాయలూ, పంజాబు ప్రభుత్వానికి 1,17,000 రూపాయలూ, బొంబాయి ప్రభుత్వానికి 1,08,000 రూపాయలూ మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి 8 000 రూపాయలూ, సాంఘిక సంక్షేమ, పునరావాస కల్పన డైరెక్టరు కార్యాలయానికి 25,000 రూపాయలూ ఇందునిమిత్తం మంజూరు చేయబడింది.

పశ్చిమ పాకిస్తాన్‌లో కాందిశీకులు వదిలి వచ్చిన చరాస్థులను విక్రయించగా వచ్చిన మొత్తాన్ని భారత పాకిస్తాన్ దేశాల చరాస్థుల ఒప్పందం క్రింద పాకిస్తాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి అందజేసిందని కూడా తెలుపబడుతున్నది.

మిల్లులు మూయవలసిన స్థితి యేర్పడితే దాని బాధ్యత ప్రభుత్వానిదే

గుంటూరు జిల్లా రైస్ మిల్లర్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. రోశయ్య ప్రకటన

హైదరాబాద్, జూన్ 2

లోగడ మార్చి 5 న జరిగిన ఆంధ్రప్రదేశ్ రైసు మిల్లర్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశములో ఏప్రిల్ 5 నుండి ఆంధ్రలోని రైసు మిల్లులన్నింటిని మూసివేయాలనే నిర్ణయం ఏకగ్రీవముగా ఆమోదింపబడినది. దానికి కారణం ప్రభుత్వం కార్మికుల హాజరు పట్టీలు ఆధారంగా మిల్లర్ల టర్నోవరులు తయారుచేయ మొదలిడుటయే- ప్రభుత్వం యీ విధానం ప్రారంభించగనేమేము ప్రభుత్వం వద్దకు అనేక రాయబారములు నడిపాం. ప్రయోజనం లేకపోయినది. గత్యంతరంలేక మిల్లులు మూసివేయాలనుకున్నాం. కాని మా నిర్ణయం తదనంతరం నాటి ఆర్థిక మంత్రి గౌ॥ శ్రీ గోపాలరెడ్డిగారు యోచించి ఆ పద్ధతిని రద్దుపరిచెదమని హామీనిచ్చి మా నిర్ణయము పునఃపరిశీలించకోరారు. మేము కూడ యోచించి గోపాలరెడ్డిగారి హామీ ఆధారం చేసుకొని ఏప్రిల్ 5 నుండి మిల్లులు మూసివేయాలనే నిర్ణయంను వాయిదావేసుకున్నాం అని అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటన చేశారు. అందు ఇంకా ఇలా తెలిపారు:-

కాని తీరా చూస్తే మరల మిల్లులు మూసివేసుకోవలసిన స్థితి యేర్పడుచున్నది. సంప్రతింపులద్వారా సమస్యలు పరిష్కారం కాగలవని మాకున్న విశ్వాసం నానాటికి సడలిపోవుచున్నది. అమ్మకం పన్ను శాఖాధికారులను పదేపదే కలుసుకొని విన్నవించుకొంటున్నాం.

ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిని ది 24-5-58 న విజయవాడలో కలుసుకొని ఒక విజ్ఞప్తి సమర్పించాం. ప్రభుత్వమిచ్చిన ఆదేశములనుఅమ్మకం పన్ను శాఖాధికారులు ఏ విధంగా త్రోసివేస్తున్నారో మంత్రిగారికిని దర్శనములతో తెలుపుదేశాం, కాని మంత్రిగారు మాకు సరైన సమాధానమీయలేదు

జూన్ 2 న అమ్మకం పన్ను సలహా సంఘ సమావేశము జరుగుచున్నది. సలహా సంఘ సభ్యులందరును విడివిడిగా కలుసుకుంటున్నాం. వారికి న్యాయం కలుగజేయుదని విజ్ఞప్తి చేస్తున్నాం. ఫలితం మేమూహించినదానికి వ్యతిరేకంగా వుండదనుకుంటాను. ఒకవేళ దురదృష్ట వశాత్తు మాకు వ్యతిరేకమైతే మారం మిల్లులను మూసివేసికొనుటయే మిల్లులను మూసివేస్తే, వేల కుటుంబాలు పనులుపోయినా యిబ్బందులకు గురిఅవుతారు ప్రభుత్వ ఆదాయం కుంటుబడుతుంది. దీనివలన రానున్న విష పరిణామాలకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించవలసి వుంటుంది.

1957లో ఖనిజాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 2

1957లో ఇండియాలో 125 కోట్ల 70 లక్షల రూపాయల విలువచేసే ఖనిజాల ఉత్పత్తి అయినట్లు భారతీయ గనుల సంస్థవారి శాఖాశాలిక అంచనాలవల్ల తెలుస్తున్నది. 1956 లో 108 కోట్ల 28 లక్షల రూపాయల ఖరీదుగల ఖనిజాలు ఉత్పత్తి అయాయి. అంటే 1957లో ఆక్రితం సంవత్సరంలో కంటే 17 కోట్ల 60 లక్షల రూపాయల విలువచేసే ఖనిజాలు అధికంగా ఉత్పత్తి అయాయి. అనగా ఉత్పత్తి అయిన ఖనిజాల విలువ నూటికి 16 వంతులు అధికమైంది. ముఖ్యంగా బొగ్గు, ఇనుము ఖనిజం, సీసం, తుత్తినాగం ఖనిజం, సున్నపురాయి. ఉప్పు ఉత్పత్తి పెరుగుదల చూపింది.

1957లో మాంగనీసు ఖనిజానికి బొగ్గుకు ధర ఎక్కువగా పలకడం కూడా ఉత్పత్తి విలువ పెరగడానికి కొంత కారణమైంది. 1957లో అధికంగా ఉత్పత్తి అయిన ఖనిజాలలో బొగ్గు ముఖ్యంగా చెప్పుకోదగింది. దేశంలో ఆ సంవత్సరం 81 కోట్ల 40 లక్షల రూపాయల ఖరీదుచేసే 4 కోట్ల 35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. అంటే 1956 నాటికన్నా 41 లక్షల టన్నుల బొగ్గు అధికంగా ఉత్పత్తి అయింది.

ప్రభుత్వ బొగ్గుగనులలో సుమారు 8,90,000 టన్నుల బొగ్గు ఎక్కువ ఉత్పత్తి అయింది. బొగ్గుతర్వాత చెప్పదగినవి మాంగనీసు ఖనిజం (18 కోట్ల 90లక్షల రూపాయలు), ఉప్పు (7కోట్ల 40 లక్షల రూపాయలు), బంగారం (5కోట్ల 10 లక్షల రూపాయలు), ఇనుము ఖనిజం (4కోట్ల 80 లక్షల రూపాయలు), సున్నపురాయి (3కోట్ల 80 లక్షల రూపాయలు), రాగి ఖనిజం (2కోట్ల 7లక్షల రూపాయలు), మైకా (2కోట్ల 80 లక్షల రూపాయలు), ఇల్మెనైటు (1కోటి 70 లక్షల రూపాయలు).

1956లో ఖనిజ ఉత్పత్తి సూచి 1167 ఉండగా, 1957లో సూచి 1232కు పెరిగింది.

కాశ్మీర్ పై గఫార్ ఖాన్ మధ్యవర్తిత్వం

ఒకప్పుడు తాము ముందుకు వచ్చినటులవెల్లడి

కరాచి, జూన్ 2

కాశ్మీర్‌పై దాడి జరుగడానికి చాలాకాలం పూర్వమే తమషేకబ్దుల్లానుకలసి పాకిస్థాన్‌లో కాశ్మీర్ చేరిపోయేలా ఒప్పించుటకు ప్రయత్నించగలమని ఖాన్ అనుఆతనిద్వారా పాకిస్థాన్ ప్రభుత్వానికి చెప్పించామని అందుకు తాముఒకపర్తును గూడాపిధించినటులఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గతరాత్రి ఇక్కడ ప్రసంగిస్తూ సూచించారు.

గఫార్ ఖాన్ పాకిస్థాన్‌లో నివసించే అందరు అనగా పఠాన్లు పంజాబీలు, సింధీలు, బలోచీలు. బెంగాలీలు, సమానహక్కులకలిగి పౌరులుగా ఉండాలని కోరారట. ఈ కోరికకు పాకిస్థాన్ ప్రభుత్వం సుముఖతను ప్రకటించలేదు

